
ప్రిజమ్‌లాంటి జీవితం వేర్వేరు కోణాలు దర్శిస్తుంది...



# పట్టకం

జీవితంలోని అశాంతిని చీకటిని పటాపంచలు చేసినట్టూ... మేమిద్దరం ఆప్తమిత్రులమైనట్టూ... తను బాగుపడడానికి కారణమైన నాపట్ల కృతజ్ఞతతో ఉన్నట్లు....





మన పరిచయాలు విచిత్రంగా జరుగుతూ వుంటాయి.

ఏ సంబంధమూ లేని కొందరు ప్రాణ స్నేహితులవుతుంటారు. మనని మొత్తంగా మూవ్ చేసిన వ్యక్తిని మనం దగ్గరకు తీసుకోలేకపోతాం.

నాకు సంబంధించి ఇలాంటి విచిత్రమైన విషయం ఒకటి ఎదురయ్యింది. అప్పటిదాకా నాగురించి నాకేం తెలియదు, అనే విషయం నాకర్థమయ్యింది. ఎందుకంటే 'అయిడరిజం' భ్రమ, కల అని నేనెపుడూ అనుకోలేదు. నా స్థాయిలో ఉన్న నా మిత్రులందరితోటీ నా రూమ్ కమ్యూనిజం భ్రమలన్నీ పటాపంచలు చేసే సంఘటన 'ఆ వ్యక్తి' పరిచయంతో జరిగింది.

రామ్‌నగర్ సారా డిపోలో, రోజూ సాయంత్రం ప్యాకెట్లు తీసుకుని, అతను తనింటికి వెళ్ళుతుంటాడు. నేను ఆఫీసునుంచి రూమ్‌కెళ్ళే టైం అదే అవ్వడంతో నాకెదురు పడుతుంటాడు.

తూలుతూ మిగిలిన ప్రపంచంతో సంబంధం లేకుండా సాయంత్రాలను అలా ఒంటరిగా మత్తులో గడిపేసే ఆ వ్యక్తి ఎన్నేండ్లుకాకర్షించాడో నాకు తెలీదు. ఒకరోజు... రెండు రోజులూ ... పెద్దగా పట్టించుకోలేదు. కానీ రోజూ అదే తరహా... రోజూ అలాగే ఎదురు పడుతుండేసరికి నాకు అతనితో పరిచయం చేసుకోవాలనిపించింది. ఆ ఆలోచన రావడం మొదలు... నా కలలు ప్రారంభమైనాయి. అతనితో పరిచయమైనట్లు అతని తాగుడు వెనుక ఏదో చీకటి దాక్కుని ఉన్నట్లు. నా పరిచయం అతని■

కూచిమంచి ఉదయ్

ఏవేవో ఊహలు. ఆ ఊహలన్నిటిలోనూ నేనెంతో ఉదాత్తమైన వ్యక్తిత్వం కలిగిన వాడినై... నాకు నేనే ఆదర్శనాయకుడనిపించేంత గొప్పవాడిగా ఉన్నాను. అయితే ఆ ఊహలన్నిటికీ కేంద్రం ఆ తాగుబోతు వ్యక్తి. ఆ ఊహలన్నీ నిజం చేసుకోవడానికి ఓరోజు నాకు అవకాశమొచ్చింది. ఆ రోజు పొద్దుటి నుంచీ వాన పడుతోంది. మామూలుగానే చీదరగా ఉండే రావ్‌నగర్ ఆ రోజు మరింత ఛండాలంగా ఉంది. నేను ఆఫీసు నుంచి రూమ్‌కెడుతున్నాను. మామూలుగానే తూలుతూ... చేతిలో పేకెట్లతో అతను. ఇంతకాలంగా రోజూ నా 'కమ్యూన్'లో నేనతన్ని సంస్కరించడం గురించి అతనితో ఆత్మీయంగా మెలగడం గురించి చాలా ఉపన్యాసాలిచ్చాను.

ఓ బస్సు వేగంగా పోతూ బురద నీళ్ళని ఇద్దరిమీదా చిమ్మింది. మొహమాటంగా అతనికేసి చూసి నవ్వాను. అతనూ అంతే. అంతమత్తులోనూ నన్ను తెలిసినట్టుగా చూశాడు.

ఒకేలాటి కష్టం, ఇబ్బంది ఎదురైనపుడు పరిచయాలు సులభంగా ఏర్పడుతాయనుకుంటాను.

''మిమ్మల్ని రోజూ చూస్తుంటాను'' అంటూ నేనేం చేస్తుంటానో చెప్పి అతన్ని పరిచయం చేసుకున్నాను. అదీ ప్రారంభం.


నేను మాట్లాడటంతో అతను నిర్ఘాంతపోయాడు. ముందు ఖంగారుపడ్డాడు. తర్వాత సిగ్గుపడ్డాడు. చివరగా 'నీ విషయాలు నాకెందుకు' అన్నట్లు చిరాగ్గా చూశాడు. నేనేం పట్టించుకోలేదు. ఎందుకంటే అతనితో పరిచయం పెంచుకోవడానికి ఇంతకంటే మంచి అవకాశం దొరకదని నాకు తెలుసు.

**క్రికెట్**

''అంత డబ్బు లేసి అంతరిక్షంలోకి ఉపగ్రహాల్ని పంపిస్తారు కదా ఎందుకనట్టా?''

''టి.విలో క్రికెట్ మ్యాచ్‌లు ప్రత్యక్షప్రసారం చేసుకోవడానికి''

—జిందం రాంమోహన్
వరంగల్



తొందరగా అతనితో మాటలు కలిపాను. 'ఇల్లెక్కడ'ని ఆరాతీశాను. 'పెళ్ళయ్యిందా' అనీ, 'పిల్లలెంతమంది' అని ఇలా నాకవసరమున్నవీ, లేనివీ గబగబా అడిగేసాను. మేమిద్దరం మాట్లాడుకోవడం ఆ సెంటర్లో ఆశ్చర్యకరమైన విషయమే. ఎందుకంటే స్టేటస్‌కి సంబంధించి ఆ ఏరియాలో నాకెంతో గౌరవం ఉంది. పైగా తూలుతూ మట్టికొట్టుకుపోయిన బట్టలతో ఉన్న ఓ తాగుబోతుతో నాలాంటివాడు మాట్లాడుతూ నుంచోడం మందికి ఆశ్చర్యం కలిగించడం వింతేం కాదు.

అది గమనించిన అతని చిరాకు మరింత ఎక్కువైంది. అతని ముఖంలో చిరాకు చూసింతర్వాత నా పొరపాటు నాకర్థమయింది. వెంటనే దాన్ని దిద్దుకోవడానికి అన్నట్టు 'ప్లీజ్ రండి టీ తాగుదాం!'

మళ్ళీ చిరాగ్గా చూశాడు. కొత్తవాళ్ళతో మాట్లాడం నాకు కొత్త.

ఎంతోకాలం పరిచయం ఉంటే కానీ నేను ఎవరితోనూ చనువుగా మాట్లాడను. కానీ ఇతన్ని మాత్రం ఇబ్బంది పెట్టే—

హోటల్లోకి తీసుకెళ్ళాను. చాలా చిరాగ్గా నాతో ఆ హోటల్‌కి వచ్చాడు. ఓ మూల కూర్చున్నాం. కూర్చున్నప్పటినుంచీ ప్రతీక్షణం అసహనంగా కదులుతున్నాడు.

''మీరెందుకిలా రోజూ...''

కొంచెం సందేహిస్తూనే.

''తాగుడుకెందు కలవాటుపడ్డారు'' అనడిగాను.

అసలెవరినైనా 'ఈ పని ఎందుకు చేస్తున్నావూ' 'ఇలా ఎందుకున్నావూ'లాంటి ప్రశ్నలడగకూడదని నా అభిప్రాయం.


అయినా ఇపుడు నేనదే పనిచేశాను. ఇది చాలా తమాషాగా ఉంటుంది. చాలాసార్లు నేనేం చేదామనుకుంటానో దానికి విరుద్ధంగా ప్రవర్తిస్తూ ఉంటాను.

ఇంకా చాలాసార్లు నేనేం మాట్లాడదామనుకుంటానో దానికి వ్యతిరేకమైన అర్థం వచ్చే మాటలు మాట్లాడతాను. నాకు తెలిసిన ఓ అమ్మాయి విషయంలోనూ అలాగే జరిగింది.

'మా అమ్మ చిన్నపిల్లయి నాతో మాట్లాడుతోందా' అనిపిస్తుంది. ఆ అమ్మాయితో మాట్లాడుతుంటే ఆ విషయం ఆమెతో చెబ్దామనుకున్నపుడు మాత్రం, ఆమెకర్థమయ్యేట్లు చెప్పలేను, ఇంకెలాగో చెప్తాను దాంతో ట్రబుల్. ఇపుడు ఇతని విషయంలోనూ అంతే—

ఇతన్ని టీకి రమ్మన్నపుడు నేనేమనుకున్నానంటే అతని 'పెట్' చేసి నేనతడికి ఆత్మీయుడ్ననే నమ్మకం కలిగించి అతన్ని మారుద్దామని. కానీ నా మొదటి ప్రశ్నతోటే అతణ్ణి హర్ట్‌చేశాను. ఆ హోటల్ నాకు చాలా పరిచయమైనది.

రోజూ పొద్దునా, సాయంత్రం నేనక్కడే టీ తాగుతాను. అక్కడి సర్వర్లూ, ఆ హోటల్ ఓనరు, ఆ సమయంలో ఆ హోటల్లో ఉన్నా చాలామంది, అందరూ



నాకు ముఖపరిచయం ఉన్నవారే. ఇతనితో మాట్లాడుతూనే—

'నన్ను తెలిసిన ఇంతమందీ ఈ క్షణంలో నా గురించేమనుకుంటున్నారు..... నన్ను కూడా ఇతనితో జమకట్టేశారా? నా గురించి 'చీప్'గా అనుకుంటున్నారా? రేపటి నుంచి నన్ను కొంచెం తక్కువగా చూస్తారేమో అన్న చింత నాకెక్కువయ్యింది.

దానితో నేను 'గైడ్'నవుదామనుకున్న వ్యక్తి నాకు కొంచెం ఇబ్బందిగా తయారయ్యాడు.

"ఏం కావాలి సార్" అంటూ సర్వర్ వస్తే సిగ్గుగా తలవంచుకుని—

"టీ" అని చెప్పి త్వరగా అతను అక్కడ నుంచి వెళ్ళిపోతే బాగుండుననుకున్నాను.

వింతేమిటంటే 'ఇతన్ని' నేను నా ఇష్టంతో నేనే హోటల్‌కి రమ్మని పిలిచాను.

ఓసారి సీతతో మా ఊర్లో సినిమాకి వెళ్ళినపుడూ అంతే. ఆ చిన్న ఊరే అపుడు నా ప్రపంచం. నాకు సీతతో సినిమాకు వెళ్ళడం ప్రపంచాన్ని జయించిన ఆనందాన్నిచ్చినా, అదే సమయంలో ప్రపంచం అంతా నాకేసి హేళనగా చూస్తున్నట్లుగా కూడా అనిపించింది. చివరికి జరిగిందేమిటంటే సినిమా పూర్తయ్యేవరకూ ముళ్ళమీద కూర్చున్నట్లు కూర్చుని, తర్వాత వాళ్ళ సందుమొదట్లోనే దించేసి హాయిగా ఊపిరి పీల్చుకున్నాను.

ఇపుడు సరిగ్గా అదే జరిగింది. ఏదో 'సంస్కారం' అనుకుని ఇతన్ని నాతో హోటల్‌కి తీసుకొచ్చి ఇబ్బంది పడుతున్నాను.

అక్కడ కూర్చున్న అరగంటలోనూ అతను చాలా విషయాలు మాట్లాడాడు.

మొదట్లో ఉన్న చిరాకుపోయింది. మాట్లాడడానికి ఇంతదాకా మనిషే లేడేమో, నాతో మాట్లాడుతూ అంత మనిషి భళ్ళున పగిలిపోయాడు. పరిసరాలు మరిచి పోయాడు. గొంతెత్తి అరిచాడు. తన బాధలకు కారణమైన తాగుడ్ని తిట్టాడు.

తాను తాగుబోతుగా మారడానికి కారణమైన సమాజాన్ని తిట్టాడు. తన 'ప్రేమ'ను అసహ్యించుకున్నాడు. ఆ సమయంలో అతని కళ్ళనుంచి కారింది కన్నీరు కాదు, నెత్తురు.

## చీమలబాధ



"అబ్బబ్బ! ఈ బెడ్ షీట్‌కన్నీ చీమలే— ఆ వంటిట్లో గెమాక్సిన్ డబ్బా ఇలా పట్రా" తల్లి

"అమ్మా ఈ గెమాక్సిన్ డబ్బాకన్నీ చీమలున్నాయే". వంటింట్లోంచి నాని

—జిందం రాంమోహన్
వరంగల్

నాకు తెలుసు. నేను కొంచెం ఓదార్పు ఇస్తే అతను మళ్ళీ మనుషుల్లో పడతాడని, కానీ నేను—

అప్పటి నేను-

'ఆ పక్కన కూర్చున్న ఆ జావీద్‌గాడు నన్ను చూసి పలకరింపుగా నవ్వడం లేదేమిటి?'

'ఇతనితో నేను... నా స్థాయి' ఆ కౌంటర్లో వాడు... వాడు కూడా మాకేసి అలా చూస్తున్నాడు....

డబ్బులు లేక ఎపుడైనా హుందాగా 'చిల్లర లేదోయ్ తర్వాతిస్తాను' అనే దర్జా నాకిక మిగలదా?

నా మనస్సంతా ఈ తర్జన భర్జనల్లో ఉంటే—

"షాడమ్మా.... వాడు... వాడు సారూ!"

ఇతని ఉపన్యాసం సాగిపోతూనే ఉంది.

"కొంచెం మెల్లిగా మాట్లాడండి"! నా మాటలు గొంతులోనే గొడుగుడుగా జారిపోయాయి.

నేను టీ తాగడం అయిపోయింది. అతను కనీసం ముట్టుకోలేదు. నాకర్థమయ్యింది అతను టీ తాగడని.

"మనం ఇంక వెడదామా?"

ఓదార్పాలనీ, ఏదో అమాయకత్వం, ఇంకేదో బాధ వీటన్నిటికీ మించి నాకతన్ని చూసినపుడు నాకున్న దిగులేదో అతన్లోనూ ఉందనిపించింది. ఎడారిలో చెట్టు నీడకోసం పరుగెత్తి నట్లు, నేను ఓదార్పుకోసం మనుషులవెంట పడుతున్నట్లుగానే అతను తాగుడిని ఆశ్రయించాడనిపించింది. అందుకే దగ్గరకు తీద్దామనిపించింది.

ఇపుడు....

వీలయితే అతని ఆర్తిని నాలో అతను చూసిన స్నేహితుణ్ణి హత్యచేసైనా అక్కడ్నించి పారిపోవాలని ఉంది. నాకిక్కడ దొరికే గౌరవాలు కావాలి. ఈ పరిచయంతో రేపు నన్నతను మళ్ళీ పలకరిస్తాడేమోననే భయం 'ఈ పక్కనున్న వాళ్ళెవరైనా నన్ను ఇతన్నించి రక్షిస్తే బాగుండును'. చివరకి ఎలాగో హోటల్ నుంచి బయటపడ్డాం.

ఓ సిగరెట్ వెలిగించుకుని, అతన్నొదుల్చుకుని రూంకొచ్చి పడ్డాను. తరువాత అద్దంలో చూస్తే—

అద్దంలో ముఖం నాదికాదు అతనిది—

కళ్ళు నులుముకు చూస్తే అతను కాదు నేనే.

మళ్ళీ చూస్తే ఒకే ముఖంలో అతనూ! నేనూ!

